

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రైతులకు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేయాలి : పృథ్వీరాజ్

**సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త :** ప్రైవేట్ అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు బ్యాంకుల నుంచి దీర్ఘకాలిక రుణాలు పొందాలని రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్ సూచించారు. సోమవారం పట్టణంలోని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం అప్పుల ఊబిలో కూరుకు పోయిన రైతులు దీర్ఘకాలిక రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతులు సంగిశెట్టి, శేఖర్, జలీల్, జమాలోద్దిన్, అబ్దుల్ అమీద్, రహిమోద్దిన్, జ్ఞానోభ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పృథ్వీరాజ్

## తప్పుచేయని కవితను ఈడీ, మోదీలు ఏం చేయలేరు

### -హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్

**హుస్నాబాద్, మార్చి12, ప్రభాతవార్త**

తెలంగాణ శాసనమండలి సభ్యురాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు అయిన కల్వకుంట్ల కవితక్కను ఈడి మోదీలు ఏం చేయలేరని అసలు తప్పు చేయనేలేదని హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్ మండిపడ్డారు. ఈ విషయంపై స్పందించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ఆవిర్భవించేలా చేసిన కెసిఆర్ ప్రతిష్టను దిగజార్చుతూ తన పబ్బం గడుపుకునేందుకు మోదీ ఆడుతున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని ఆరోపించారు. అలాగే తెలంగాణ బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టారు. ఒక మహిళా నాయకురాలిని అంత మాటలు అనడం సహించరానిదని మహిళల పట్ల వారికున్న గౌరవాన్ని ఎత్తి చూపుతోందని సతీష్‌కుమార్ స్పష్టం చేశారు.


బీరప్ప జాతరకు హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు వివరాజ్ పాటిల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## బీరప్ప జాతరలో బిజెపి నాయకుల పూజలు

**సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త:** మండలంలోని ఏటిగడ్డ సంఘం గ్రామంలో కొనసాగుతున్న శ్రీ బీరప్ప జాతరను పురస్కరించుకుని సోమవారం స్వామి వారికి కళ్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతరను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆలయానికి చేరుకోగా జాతర నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వగతం పలుకగా ఆలయంలో శివరాజ్‌పాటిల్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో నిర్వహించి కళ్యాణ మహోత్సవాలకు పట్టణ వాసులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం యాదవ్, సదాశిపేట మండల బిజెపి అధ్యక్షులు అంబాదాసు, బూత్ కమిటి అధ్యక్షులు మల్లేశం, నాయకులు శివలింగం, నర్సింలు, గ్రామ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, నాయకులు హరీష్, అనిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీదర్‌లో సరిహద్దు క్రైమ్ సమావేశం

### -పాల్గొన్న జిల్లా పోలీసులు


బీదర్ పట్టణంలో సరిహద్దు క్రైమ్ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ పోలీసుల దృశ్యం

**జహీరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** కర్ణాటకలోని బీదర్ పట్టణంలోని జిల్లా ఎస్‌పి కార్యాలయంలో సోమవారం సరిహద్దు క్రైమ్ మీటింగ్‌ను నిర్వహించారు. సమావేశానికి సంగారెడ్డి జిల్లా లోని ఆయా ఠాణా పోలీసులు హజరై సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో పలు కేసుల విషయాలపై చర్చించినట్లు జహీరాబాద్ డిఎస్‌పి రఘు పేర్కొన్నారు. సుధీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న కేసు విషయాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. మల్కా, గంజాయి తర లింపు, గుర్తింపు లేని శవాలపై చర్చించినట్లు వివరించారు. బీదర్ అడిషనల్ ఎస్‌పి మహేష్, నారాయణఖేడ్ డిఎస్‌పి వంకట్‌రెడ్డి, జహీరాబాద్ సిఐ తోట భూపతి, సంగారెడ్డి డిసిఆర్‌బి బి రమేష్, హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్‌లతో పాటు నాందేడ్, నిజామాబాద్, కల్‌బుర్గా పోలీసు అధికారులు పాల్గొన్నట్లు డిఎస్‌పి రఘు పేర్కొన్నారు.

## 30 వరకు స్వచ్ఛోత్సవ క్యాంపెయిన్

### -తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**రామచంద్రాపురం, మార్చి 13, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 7వ తారీఖు నుంచి 30వ తేదీ వరకు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ భారత దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛోత్సవ్ 2023 కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెల్లాపూర్ మున్సిపల్ కమీషనర్ బి శ్రీనివాస్ పేర్కొన్నారు. పారిశుద్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చాటిన పట్టణ మహిళలకు మహిళ ఐకాస లీడింగ్ స్వచ్ఛత ఉత్సవ్ 2023 నామంతో అవార్డులను అందించి సత్కరించడం జరుగుతుందని, అందుకు అర్హులు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత, స్వయం సమాయం, చిన్న తరహా స్టార్టప్, ఎన్జీఓలతో పాటు సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంల సపాయి సర్వీసు, వ్యర్థాల శుద్దీకరణ, చెత్త సేకరణ, రవాణా, డిఆర్పిసి కేంద్ర నిర్వహణ, చెత్తతో కళాకృతులు, తడి చెత్తను వినియోగించుకోవడం, శిక్షణలు, సాంకేతిక పరంగా విభిన్న రకాలు తయారు చేసే రంగాల మమిళలు ఈ నెల 15వ తారీఖులోగా ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ధరఖాస్తుల దారుల నుంచి 5 మందిని ఉత్తములను ఎంపిక చేసి ఏప్రిల్ 20వ తేదీ లోపు రాష్ట్రానికి అందచేయడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 20 నుంచి 30వ తేదీ లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ ధరఖాస్తులను ఎంపిక చేసి ఒక ధరఖాస్తును రాష్ట్ర సర్వే సెంట్రల్‌కు పంపడం జరుగుతుందన్నారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులతో సత్కరించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల వయసు నిండిన మహిళలు మాత్రమే ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వివరాల కోసం 08455-295400ను సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

## పదోన్నతితో బాధ్యతలు పెరుగుతాయి : సీపీ

**సిద్దిపేట రూరల్, మార్చి 13, ప్రభాతవార్త :**

పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని సీపీ శ్వేత అన్నారు. పట్టణ టూ టౌన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న పరమేశ్వరి ఏఎస్ఐగా పదోన్నతి లభించడంతో సోమవారం సీపీ కార్యాలయంలో సీపీ శ్వేతను కలిశారు. ఈ సందర్భంగా సీపీ శ్వేత అమెను అభినందించి స్టార్‌ను తొడిగారు. అనంతరం సీపీ శ్వేత మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తేవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించినప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిషన్ సందెపొగు మహేందర్, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ పాల్గొన్నారు.


పరమేశ్వరికి స్టార్‌ను తొడుగుతున్న సీపీ శ్వేత

# రాష్ట్రంలో 70 లక్షల మందికి కంటి వెలుగు పరీక్షలు

### - 20 లక్షల మందికి కంటి సమస్యలు తొలగింపు
### - వంద రోజుల్లో అందరికీ పరీక్షలు చేయడమే లక్ష్యం
### మంత్రి హరీష్‌రావు

**గజ్వేల్, మార్చి 13 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 లక్షల మందికి కంటి వెలుగు పథకం ద్వారా పరీక్షలు నిర్వహించినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పర్యటన సందర్భంగా పట్టణంలోని గ్రంథాలయం వద్ద నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంటి వెలుగు శిబిరానికి వచ్చిన మహిళలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి ఆరాతీశారు. అక్కడ ఉన్న మహిళలు అంతా కంటి వెలుగు కార్యక్రమం మంచిగా ఉందని, వైద్యాధికారులు సేవలు బాగా చేస్తున్నారని సంతోషంతో మంత్రి హరీష్‌రావుతో చెప్పారు. అనంతరం మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతుందని, 32 లక్షల మంది పురుషులు, 38 లక్షల మంది మహిళలకు కంటి వెలుగు పరీక్షలు నిర్వహించి పూర్తి సహకారం అందించామన్నారు. ఈ కంటి వెలుగు పథకానికి మహిళల నుండి ఎక్కువ ఆధరణ వస్తుందని పేర్కొన్నారు. 12 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయగా 8 లక్షల మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించడం జరిగిందన్నారు. కంటి వెలుగుతో 20 లక్షల మందికి కంటి సమస్యలు తొలగిపోయాయని అన్నారు. 4565 గ్రామపంచాయతీల్లో, 1616 మున్సిపల్ వార్డుల్లో కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పూర్తయ్యిందన్నారు. వంద రోజుల్లో అందరికీ పరీక్షలు చేసే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. మంచి సేవలు అంది స్తున్న వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సిబ్బందికి అభినందనలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అందరి కంటి సమస్యలకు పరిష్కారం చూపాలని, కంటి వెలుగు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. మంత్రి వెంట ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ బాలకృష్ణ, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్‌సి. సంతోష్, సాయిబాబా, ఎల్ల వెంకటేషం, తలకొక్కుల దుర్గాప్రసాద్, మున్సిపల్ సీఓ సరిత తదితరులు పాల్గొన్నారు.


కంటి వెలుగు పరీక్షలను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

### యాసంగి ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేసినా చేయకపోయినా

# కొనుగోలు చేస్తాం : మంత్రి హరీష్‌రావు


బీరప్ప అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ యాసంగిలో పండిన వరి పంటను కేంద్రంలోని బిజెపి సర్కారు కొనుగోలు చేసిన చేయకపోయిన సిఎం కెసిఆర్ ధాన్యం కొనుగోలు చేసి తీరుతారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రైతులకు ధీమా కల్పించారు. నారాయణరావుపేట మండలం బంజారుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవంలో ఆయన సోమవారం పాల్గొని బీరప్ప, మాంకాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ మల్లన్న దేవుని చల్లని చూపుతో సిఎం కెసిఆర్ నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించే సమయంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు అడుగడుగునా అవరోధాలు కల్పించి అడ్డుకున్నారని అవేదన వ్యక్తం చేశారు. మల్లన్న దేవుని దయతో కాలం కానీ కాలంలో రెండు పంటలు పండుతున్నాయని తెలిపారు. మండుటెండలలో సైతం చెరువులు, కుంటలు అలుగులు పారుతున్నాయని దేశంలోని ఏ రాష్ట్రంలో ఇలాంటి సౌకర్యం లేదన్నారు. ఒకప్పుడు ఏ కాలం చూసినా ఎండా కాలమేనని.. కానీ బిఆర్ఎస్ ప్రభత్వ, సిఎం కెసిఆర్ హయాంలో ఏ కాలంలో చూసినా వానా కాలంలా కనబడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు నీరు. పంట పెట్టుబడి కోసం రైతు బంధు, 24 గంటల విద్యుత్‌ను అందిస్తుందన్నారు. ప్రగతికి పట్టం కట్టే ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం గొల్లకుర్మలు సంప్రదాయ బద్ధంగా మంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి ఒగ్గు బాలక్రిష్ణ యాదవ్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గొల్లకుర్మలు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు**

సిద్దిపేట పట్టణంలోని శ్రీ మహా రేణుకా ఎల్లమ్మ దేవాలయం 47వ వార్షికోత్సవం సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయంలో నిర్వహించిన అన్నదానం స్వీకరించారు. అలాగే సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలోని పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

## ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక ప్రజావాణి

### జిల్లా అదనపు కలెక్టర్ : శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి గొప్ప కార్యక్రమం అని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నా రు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి 90 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి చక్కని వేదిక ప్రజావాణి అన్నారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా జిల్లా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ లక్ష్మీకిరణ్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహమాన్, వివిధ శాఖ లకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార లాంఛనాలతో బిఎస్‌ఎఫ్ జవాన్ అంత్యక్రియలు

**దుబ్బాక, మార్చి 13, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ వద్ద సరిహద్దు భద్రత దళం( బిఎస్‌ఎఫ్) శిబిరంలో జవాన్‌గా శిక్షణ పొందుతున్న సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దచీకోడ్ గ్రామ వాసి అనారోగ్యంతో మృతి చెందాడు. తన క్వార్టర్‌లో శనివారం అర్థరాత్రి చనిపోయినట్లు ఆదివారం మృతుని తల్లిదండ్రులకు, పోలీస్ సిబ్బందికి ఆర్మీ అధికారులు సమాచారం అందించారు. మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు వివిధ జాతర్లలో మిఠాయి అమ్ము కుంటు కుటుంబాన్ని పోషించుకునే వారు. వీరికి ఒక కూతురు, కుమారుడు కలరు. కుమారుడు మహేందర్ రెడ్డి(25) పెద్దపల్లిలో పాలిటెక్నిక్ పూర్తి చేశాడు. 2020లో ఆర్మీ నియమకంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి బిఎస్‌ఎఫ్ ఆర్మీకి ఎంపికయ్యాడు. నాటి నుండి కాశ్మీర్, పంజాబ్ రాష్ట్రాలో శిక్షణ జవానుగా విధులు నిర్వహించాడు. భోపాల్‌లో శిక్షణ పూర్తి చేసుకుని మరో పదిరోజుల్లో ఇంటికి తిరిగి వచ్చె క్రమంలో స్వల్ప అస్వస్తతకు గురై మృతి చెందినట్లు తెలిపారు. సోమవారం తెల్లవారు జామున చీకోడ్ గ్రామానికి మహేందర్ రెడ్డి మృత దేహం చేరుకోగా అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మహేందర్ రెడ్డి అంతిమ యాత్రకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు హజరైయారు. బిఎస్‌ఎఫ్ అధికారులు మృతుడు మహేందర్ రెడ్డి అంతిమ విడ్కోలు తెలుపుతూ కుటుంబానికి రూ. లక్ష సహాయం కుటుంబ సభ్యులకు అందించారు. మృతుని తండ్రికి జాతీయ పతాకాన్ని అందించి గౌరవ వందనం చేశారు.

## రామచంద్రాపురంలో మహిళా దినోత్సవం

### -పాల్గొన్న కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి


మహిళా దినోత్సవంలో పాల్గొన్న సింధుఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, మార్చి 13, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్‌లో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి భారతీనగర్ కార్పోరేటర్ వన్నెవరం సింధు ఆదర్శ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ చాటిన వారికి అభినందిస్తూ బహుమతులు అందచేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మహిళల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు మరే రాష్ట్రంలోనే అమలు కావడం లేదని గుర్తు చేశారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు ధైర్యంగా బయటకు వచ్చేల షీ-టీంలు నిర్వహిస్తూ భారత దేశానికే ఆదర్శంగా ఉన్నారన్నారు. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు నామినేటెడ్ పదవుల్లో, పోలీసు నియామకాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సింధు ఆదర్శ్ మహిళా మండలి అధ్యక్షురాలు రాణి యాదవ్, కార్యదర్శి శ్రీదేవి, డివిజన్ మహిళా నాయకులు కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

## సాధా సీధాగా సర్వసభ్య సమావేశం

### వడ్డీ లేని రుణాల నిధుల మంజూరు పత్రాలను అందించిన ఎంపీపీ స్వరూపా, జడ్పీటీసీ రమేష్‌గౌడ్

**వెల్దుర్తి, మార్చి 13, ప్రభాతవార్త:** ఉమ్మడి మండల వ్యాప్తంగా 681 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల నిధులను కోటి74లక్షల 63వేల 602 రుపాయల చెక్కును మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ స్వరూపా, జడ్పీటీసీ రమేష్‌గౌడ్‌లు మహిళలకు పంపిణి చేశారు. స్థానిక ఎంపీపీ స్వరూపా నరెందర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి యొక్క నివేదికలను చదివి వినిపించారు. అనంతరం వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో యాసంగీ వరి పంట సుమారు 17వేల 821 ఎకరాలలో, మొక్కజోన్న 23ఎకరాలు, చెరుకు 5 ఎకరాలు, కూరగయాలు 15 ఎకరాలలో రైతులు సాగు చేయడం జరిగిందన్నారు. రైతు భీమాకు సంబంధించి 8వేల 814 మంది రైతులు ఎన్‌క్లోజ్ చేయించుకోగా ఇప్పటి వరకు వివిధ కారణాలతో మరణించిన 34 మంది రైతులకు గాను అందులో 29 మందికి రైతు భీమా క్లెయిమ్ చేసి వారి ఖాతాలలో 5లక్షల రుపాయలను జమ చేయడం జరిగిందన్నారు. యాసంగీకి సంబంధించి రైతులకు యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రానున్న హరితహారం కోసం ప్లాంటేషన్‌లను సరిగా చూసుకోవాలని ఎపీవో రాజు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచుల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. మండల ఉపాధ్యాక్షులు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్లలో పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తి చేసి లబ్దిదారులకు పట్టా పత్రాలు పంపిణీ చేయాలని అధికారులను కోరారు. స్పందించిన జడ్పీటీసీ రమేష్ గౌడ్ వారి సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. అలాగే యాసంగీ సాగుకు చెరువుల నుండి నీళ్ల రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెల్దుర్తి కుడి చెరువు తూము సరిగ్గా లేక అందులో నుండి నీరు వెళ్లక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఇరిగేషన్ ఏఈ కవిత ఉపాధ్యక్షుడు సుధాకర్ గౌడ్ తెలిపారు. అలాగే మీషన్ భగీరథ నీరు రానున్న వేసవి కాలం దృష్టా వృధాగా కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ధానిక ఎంపీపీ వెంకటలక్ష్మీ, ఎంపీటీసీ నవనీత శ్రీనివాస్, సోని, ప్రభాకర్‌గౌడ్, సర్పంచులు భాగ్యమ్మ, ఆంజనేయులుతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అదికారులు పాల్గోన్నారు.


వడ్డీ లేని రుణాల నిధుల మంజూరు పత్రాలను అందిస్తున్న ఎంపీపీ స్వరూపా, జడ్పీటీసీ రమేష్‌గౌడ్

## ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

**సంగారెడ్డి బ్యూరో మార్చి 13, ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సోమవారం హైదరబాద్ నుండి రాష్ట్రవిద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంటర్ బోర్డు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. పరీక్షలలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలన్నారు. ప్రతి కేంద్రంలో ఆరోగ్య సిబ్బందిని నియమించాలని, ప్రాథమిక చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 040: 2460100, 24655027 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 34397 మంది హాజరుకానున్నారని అందులో 19141 మొదటి సంవత్సరం పరీక్షలు రాయనుండగా, 15256 మంది ద్వితీయ సం వత్సరం పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ ఎ.శరత్ మంత్రికి వివరిం చారు. విడియో సమీక్షలో కలెక్టర్ ఎ.శరత్‌తో పాటు ఏస్పీ రమణకుమార్, ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి, వివిదశాఖల అధికారులు పాల్గోన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు


స్వయంపాలన జరుపుకుంటున్న విద్యార్థుల దృశ్యం

## చేర్యాలలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

**కంది, మార్చి 13, ప్రభాతవార్త:** మండలంలోని చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా నవీన్‌కుమార్, ఎంఈఓగా హరిప్రసాద్, డిఈఓగా ఋషితారెడ్డి, విద్యా కమిటి చైర్మన్‌గా అక్షయ్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు ఒక రోజు విధులు నిర్వహించారు. ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు భోదించడంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య యాదవ్, స్వప్న, ఎం సోమ శేఖర్, రాజు, సంజీవ్, ధన్‌రాజ్, రాములు, మహేష్, శోభ తదితరులు పాల్గొన్నారు.

### మిర్జాపూర్‌లో ..


మిర్జాపూర్‌లో స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**న్యాల్‌కల్, మార్చి 13, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలకు ఉపాధ్యాయులైన విద్యార్థులు రంగురంగు దుస్తువులు ధరించి పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. డిఈఓగా గౌతమ్‌రెడ్డి, ఎంఈఓగా మల్లేష్, ప్రధానోపాధ్యా యులుగా దిలీప్‌రెడ్డి, ఉపాధ్యాయులుగా మరి కొందరు బాధ్యతలు నిర్వహించారు. ఉత్తమంగా ప్రతిభ చాటిన విద్యార్థులైన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంద్రప్ప అభినందించారు. ఉపాధ్యాయులు డి కృష్ణకుమార్, శ్రీనివాస్, రాజ్ నాయక్, సరస్వతి, పూలమ్మ, రవి, విద్యా కమిటి చైర్మన్ అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంగ్టి తహసీల్దార్‌గా ప్రవీణ్

**కంగ్టి, మార్చి 13, ప్రభాతవార్త:** కంగ్గి తహసీల్దార్‌గా సోమవారం కె ప్రవీణ్ బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు డిప్యూటీ తహసీల్దార్ జుబేర్ హైమద్ ఇంచార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. సోమవారం డిప్యూటీ తహసీల్దార్ నుంచి ప్రవీణ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ ఝరాసంగం మండలానికి బదిలీపై వెళ్లగా డిప్యూటీ తహసీల్దార్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహించారు.అంతకు ముందు కార్యాలయానికి చేరుకున్న ప్రవీణ్‌ను రెవిన్యూ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. పుల్కల్ మండలంలో బాధ్యతలు నిర్వహించిన ప్రవీణ్ కంగ్టి మండలానికి ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## వాసవి క్లబ్ అధ్యక్షులుగా బుగ్గారపు శ్రీనివాస్


వాసవి క్లబ్ అధ్యక్షుడికి సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త:** సదాశివపేట వాసవి క్లబ్ అధ్యక్షులుగా బుగ్గారపు శ్రీనివాస్ గుప్తా, డైరెక్టరుగా కటకం కిరణ్‌కుమార్‌లు ఎన్నికయినందున సోమవారం పట్టణంలో మిత్ర బృంధం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజం సేవే లక్ష్యంగా కొనసాగుతున్న వాసవి క్లబ్‌ను అన్ని రకాలుగా సమాజానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలని, అందుకు తమ వంతు సహకారం రౌండ్‌ద క్లాక్‌గా ఉంటుందని భరోసా ఇచ్చారు. కౌన్సిలర్ ఆకుల శివకుమార్, కళ్లెం సంగమేశ్వర్‌రెడ్డి, మఠం రాచన్నస్వామి, అనిల్ గౌడ్, గుజ్జరి దయానంద, నాగరాజు, రాందాస, వీరేందర్ పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపిడిఓ

**న్యాల్‌కల్, మార్చి 13, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(బి), రుక్మాపూర్ గ్రామాలను ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీలను పరిశీలించి బాధ్యులకు సూచనలు చేశారు.ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**కంగ్టి మార్చి 13, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖున మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ముజాఫరోద్దిన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిపి అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి మండల సభ్యులు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపిడిఓ సూచించారు.

## బీరప్ప ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే


ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**హత్నూర మార్చి 13,ప్రభాతవార్త** కొన్యాలలో జరుగుతున్న బీరప్ప జాతర ఉత్సవాలలో భాగంగా, సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సంప్రదాయప్రకారం స్వాగతం పలకడంతో పాటు, ప్రసాదాలను అందజేవారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నర్సింలు, జడ్పీటిసి అంజనేయులు, పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు నర్సింహ్మా రెడ్డి, విటల్‌రెడ్డి, దుర్గారెడ్డి, బుచ్చిరెడ్డి, సుదర్శన్‌గౌడ్, రాంచెంద్రరెడ్డి, శ్రీశైలం, శశికాంత్‌రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### జీనియస్ ప్లాన్‌ను ప్రారంభించిన పీఎన్‌బీ మెట్‌లైఫ్

ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యాఖర్చులు పెరిగిపోతుండడంతో ఇండియా ప్రముఖ బీమా కంపెనీల్లో ఒకటైన పీఎన్‌బీ మెట్‌లైఫ్ తమ చిన్నారుల భవిష్కత్తుకు తోడుగా నిలిచేందుకు తల్లిదండ్రులు ఆర్థికంగా సిద్ధమయ్యేలా కొత్త పరిష్కారాన్ని అందిస్తోంది.ఈ సందర్భంగా పీఎన్‌బీ మెట్‌లైఫ్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అయిన సమీర్ బన్సల్ మాట్లాడుతూ పిల్లల విద్యాభ్యాసంపై చాలా మంది తల్లిదండ్రులు డబ్బు ఆదా చేయడం కోసం అలాగే ఆదాయం గడించే సామర్థ్యం తగ్గిపోతే ఆ ఖర్చులను ఎలా భరించడనే అంశంపై చింతస్తూ ఉంటారన్నారు. పీఎన్‌బీ మెట్‌లైఫ్ జీనియస్ ప్లాను లాంఛ్‌చేయడంపై తాము ఉత్సాహంగా ఉన్నామన్నారు.

# చదువులతో పాటు, కరాటే శిక్షణ అవసరం

## జిల్లా కలెక్టర్ ఎ.శరత్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 13,ప్రభాతవార్త:**
విద్యార్థులకు చదువులతో పాటు, ఆత్మరక్షణకు కరాటే లాంటి శిక్షణలు కూడ అవసరమని జిల్లా కలెక్టర్ ఎ.శరత్ అన్నారు. సర్వశిక్ష అభియాన్‌లో భాగంగా నెలరోజుల పాటు శిక్షణలో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు పట్నం మాణిఖ్యం పౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణలో ప్రతిభ చూపిన వారికి సోమవారం సంగారెడ్డిలోని ఒక ఫంక్షన్‌హాల్ నిర్వహించిన కార్యాక్రమంలో మోడల్స్ మరియు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ఎ.శరత్.,ఆడిషనల్ ఏస్పీ ఉషావిశ్వనాథ్,డిసిసిబి ఉపాద్యాక్షులు పట్నం మాణిఖ్యంలు అందజేశారు. మార్షల్ ఆర్ట్స్‌లో విధ్యార్థులకు శిక్షణ పూర్తి చేసిన వారికి ఆవార్డులు ఇవ్వడానికి ముందుకు వచ్చిన ఫౌండేషన్ ఆధ్యక్షులు పట్నం మాణిఖ్యం కృషిని అతిథులు కొనియడారు.ఈసందర్భంగా కలెక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లడానికి ఇలాంటి శిక్షణలు ఉపయోగపడతాయని అన్నారు.ఇబ్బందులు ఎదురైనప్పుడు 100 నెంబర్‌కు ఫోన్ చేయడానికి చాల మంది మహిళలు ముందుకు రావడంలేదని,మోహమాటాం పడతున్నారని అన్నారు.డిసిసిబి ఉపాద్యాక్షులు పట్నం మాణిఖ్యం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విధ్యాకు ఏంతో ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. మోదావులతో చిర్చించి విధ్యావిధానాన్ని రుపోందించి ఆమలు చేస్తోందని అన్నారు. కార్యాక్రమంలో ఆడిషనల్ ఏస్పీ ఉషావిశ్వానాథ్,బిసి సంఘం నాయకులు బీరయ్యయాదవ్,ఎసి మోహన్, ప్రెమానందం, శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, మాస్టర్స్ పాల్గోన్నారు.

# పాచి బండ్ల ప్రదర్శనతో ముగిసిన జాతర ఉత్సవాలు

**కౌడిపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:**
జిల్లాలోనే రెండవ అతిపెద్ద జాతరగా పేరు గాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాల్లో చివరి రోజైన సోమ వారం నాడు సాయంత్రం పాచి బండ్ల ప్రదర్శన ఘనంగా ముగిసిన జాతర ఉత్సవాలు. సోమ వారం నాడు పాచి బండ్ల ప్రదర్శనలో ఆలయం చుట్టు రెండు సార్లు ఊరేగించగా, ఆది వారం రోజు బండ్ల ప్రదర్శనలో మూడు చుట్టులు బండ్లను ఊరేగింపుతో బండ్ల ప్రదర్శన చేసిన విషయం విధితమే. కాగా ఈ సారి జాతర ఉత్సవాల్లో బిజేపి రాష్ట్ర నాయకులు నర్సాపూర్ మున్సిపాల్ చైర్మెన్ ఎర్రగోల్ల మురళి యాదవ్, బుచ్చేశ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఖాజిపేట రాజేందర్, తన బృందంతో ఆలయాని విచ్చేయగా, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదరి ్శ ఆవుల రాజీరెడ్డి, పాషాలతో కలిసి ఆలయానికి వేరు వేరుగా శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి ఆయా పార్టీల ముఖ్య నాయకులు వేరువేరుగా విచ్చేయగా వారిని ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, చైర్మెన్ తాళ్ల గోపాల్ రెడ్డిలు సాగరంగా స్వాగతం పల్కి, ఆలయ ప్రధాన ఆర్చకుల చేత ప్రత్యేక పూజలు చేయించిన పిదప శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. శ్రీ నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు ఈఓ,చైర్మెన్‌లకు వారు హామి ఇచా ్చరు. భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి, కుంకుమార్చనలు చేసిన తర్వాత జంతు బలి ఇచ్చి వేడుకలను అత్యాంత్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతి యేట ఈ జాతరకు వచ్చినంత మేర భక్తులు వచ్చిన వేసవి వేడిమి తీవ్రత కారణంగా భక్తులు జాతరలో ఎక్కువ సేపు నిలువ లేక తమ తమ గమ్యాలకు తరలి వెళ్లినారు.ఈ కార్యక్రమంలో


అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించిన బిజేపి రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపాల్ చైర్మెన్ మురళి యాదవ్, బుచ్చేశ్ యాదవ్, రాజేందర్

వీరి తోపాటు, ఎంపిపి రాజు నాయక్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సార రామా గౌడు, స్థానిక సర్పంచ్ తలారి సాయిలు, ఉప సర్పంచ్ మాణిక్య రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్లు చల్లా మల్లేశం, బండ సాయాగౌడు, ఆలయ కమీటి సభ్యులు పాలక వర్గ సభ్యులు కోలా శ్రీనివాస్, దొంతుల దుర్గయ్య, ఏర్ర లింగమయ్య, కె.థన లక్ష్మి, వెంకటస్వామి, తలారి గోపాల్, రాజబోయిన శివరాజు, ఉప్పరి రవి సాగర్, సంతోష్ కుమార్, మంగలి స్వామి, ఆంజా గౌడు, శంకర్, తాళ్ల నారాయణ రెడ్డి ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, అచ్చన్నపల్లి శ్రీనివాస్ గౌడు, మల్లికార్జున్‌రెడ్డి ఉన్నారు.


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుల దృశ్యం

## కంటి వెలుగు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త:** పట్టణంలోని 20వ వార్డులో కాళికా మందిరంలో వార్డు కౌన్సిలర్ ఆకుఉల శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని సదాశిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ సోమవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ కండ్ల సమస్యతో సతమతమవుతున్న ప్రతి ఒక్కరు తమ కండ్లను పరీక్షించుకుని సమస్యలను దూరం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, డాక్టర్లు శ్రీకాంత్, మహేంద్ర చారి, వైద్య బృంధం వినోద, సురేఖ, కౌన్సిలర్లు చౌదరి ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు సాగర్, అనిమిశెట్టి మల్లేశం, అంగన్‌వాడి టీచర్ డి ప్రవీణ, ఆర్‌పిఎన్ విజయ, ఆశావర్కర్ స్రవంతి పాల్గొన్నారు.

### వెల్టూర్‌లో ..


కంటి అద్దాలు అమర్చుతున్న గ్రామ సర్పంచ్ దృశ్యం

**సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త:** మండలంలోని వెల్టూర్ గ్రామంలో సోమవారం రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సోమ వారం ప్రారంభమైన కంటి వెలుగు శిబిరం ఈ నెల 27వ తారీఖు వరకు కొనసాగుతుందన్నారు. గ్రామ ఉప సర్పంచ బాగ్యమ్మ, కారోబార్ మన్నే ఈశ్వర్, కో- ఆపరేటివ్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, డాక్టర్లు, వైద్య సిబ్బంది మానస, పి శారద, ప్రమోద్ కుమార్, వరలక్ష్మి, వెంకటమ్మ, సునీత, జ్యోతి, లావణ్య, యాదమ్మ పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు భూముల సమస్యలు పరిష్కరించాలి

**-మండల సభలో సభ్యుల డిమాండ్**

**జహీరాబాద్ (కోహీర్), మార్చి 13, ప్రభాతవార్త:** వక్ఫ్ బోర్డ్ భూముల సమస్యలను పరిష్కరించాలని మండల సాదారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్‌లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి అధ్యక్షురాలు బి మాధవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను సభ్యులకు వివరించారు. రైతులు పట్టా భూములు ధరణి పోర్టల్‌లో వక్ఫ్‌బోర్డు భూములుగా చూపుతున్నాయని, ఫలితంంగా రైతులు రైతు బంధుకు నోచుకోకపోవడంతో పాటు పంట రుణాలను సైతం అందుకోలేక అవస్థలు పడుతున్నాని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. సమస్య పరిష్కారానికి పలు మార్లు ఉన్నతాధికాకులకు వివరించినా ప్రయోజనం లేకుండా పోయిందని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మరమ్మత్తులో ఉన్న రోడ్లకు బాగుచేయాలని సూచించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యులు రాందాస్ మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కలో దిగ్వార్ గ్రామ శివారులో వెంచర్ కొరకు చెట్లను నరికిన వెంచర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎంపిపి అధ్యక్షులు మాధవి సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత, తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.


మండల సభలో మాట్లాడుతున్న జడ్పీటిసి రాందాస్ దృశ్యం


విగ్రహ ప్రతిష్టాపన పూజలు జరుపుతున్న దృశ్యం

## పూసల పాడ్‌లో విగ్రహ ప్రతిష్టాపన

**నాగల్‌గిద్ద, మార్చి 13, ప్రభాతవార్త:** మండలంలోని పూసాల్‌పాడ్ గ్రామంలో శ్రీ రేవణ సిద్దేశ్వర విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు వేద బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు బిచ్కుంద మహారాజనశ్రీ సోమలింగ శివాచార్యస్వామి హాజరై ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, నిత్యం దైవ చింతనలో కాలం గడపాలన్నారు. ఆద్యాత్మిక చింతనతోనే మానవ జన్మకు మోక్షం లభిస్తుందన్నారు. ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, తంప్లూర్ మహారాజన శ్రీ శివానంద శివాచార్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దత్తగిరి ఆశ్రమంలో మృత్యుంజయ హోమాలు


దత్తగిరి ఆశ్రమంలో హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, మార్చి 13, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో సోమవారం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కుటుంబ సభ్యుల గోత్రనామాలతో సామాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ జన్మదినోత్సవాన్ని, ముఖ్యమంత్రి కేసిఆర్ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ఆశ్రమంలో మృత్యుంజయ హోమాలు నిర్వహించారు. ఆశ్రమ ఆవరణలోని జ్యోతిర్లింగాలకు, శ్రీరేణుక మాత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీవైరాగ్య శిఖామణి 108 అవదూత గిరి మహారాజ్, సిద్దేశ్వర ఆనంద్‌గిరి మహారాజ్, ఢిల్లీ వసంత్ బృంధం సభ్యులు అశోక్‌పాటిల్, యుఉదుగొండ్ల శ్రీనివాస్, సుశాంత్, అంజి, భూమన్ స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి

**-మహిళా శక్తి జిల్లా కో-ఆర్డినేటర్ కవితి**


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహిళా శక్తి జిల్లా కో-ఆర్డినేటర్ కవితి

**పాపన్నపేట, మార్చి 13, ప్రభాతవార్త:** బాలికలు మంచి చెడులపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని మహిళా శక్తి జిల్లా కో-ఆర్డినేటర్ కవిత సూచించారు. మండలంలోని డాక్యా గిరిజన తండాలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినులకు బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కవితి మాట్లాడుతూ బాలికలు తగు జాగ్రత్తలు వహిస్తూ రోజులు గడపాలన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, బాల్య వివాహాలతో కలిగే కష్టనష్టాలపైఉ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఫిఫ్త్‌జెన్ అలెక్సా లాంచ్

భారతదేశంలో అలెక్సా(వాయిస్‌అసిస్టెంట్)బర్త్‌డేనుపురస్కరించుకుని అమెజాన్‌ఫిఫ్త్ జెనరేషన్ ఎకోడాట్‌ను లాంచ్ చేసింది. మరింత క్వాలిటీ ఆడియో అల్ట్రాసౌండ్ మోషన్ డిటెక్షన్ టెంపరేచర్ సెన్సర్ ట్యాప్‌గెశ్చర్ కంట్రోల్ వంటి ప్రత్యేకతలు దీని సొంతం. అత్యుత్తమ సౌండింగ్ ఎకోడా ట్ ఇదని అమెజాన్ తెలిపింది.ఈ స్పీకర్ స్పష్టమైన వోకల్స్ అందించడంతోపాటుగా తమ ఇదివరకటి వెర్షన్లతో పోలిస్తే రెట్టింపు బాస్‌ను అందిస్తుంది.


విద్యార్థులకు ఆల్‌ఇన్ వన్ గైడ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## 10 విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ గౌడ్‌ల పంపిణీ

**సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు ఏఐఎంఐఎం ఆధ్వర్యంలో ఆల్‌ఇన్ వన్ గైడ్‌లను సోమవారం పంపిణి చేశారు. ఏఐఎంఐఎం అధ్యక్షులు అసదొద్దిన్ గౌరి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు గౌస్‌పాషా ఆధ్వర్యంలో కార్వాన్ ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అందచేసినట్లు పట్టణ అధ్యక్షులు తెలిపారు. జహీరాబాద్ ఎంఐబి అధ్యక్షులు అత్తర్ అలీ, నాయకులు వాజిద్, వజీద్, మౌలానా రోమి, అశ్వాక్ పటేల్, మోయిజ్, గులాం రసూల్, దావుద్, షరీఫ్, తాజోద్దిన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడలమ్మ కళ్యాణమహోత్సవం


అన్నదానం చేస్తున్న దృశ్యం

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), మార్చి 13, ప్రభాతవార్త:**
అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలో తాళ్ళపల్లి గ్రామంలో యాదవ కుల దైవమైన చౌడలమ్మ కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణమహోత్సంలో భాగంగా ఈ నెల 3 నుండి 6 వరకు అమ్మవారి విగ్రహ ప్రతిష్టతో పాటుగా యాగాలు నిర్వహించగా 9 నుండి14 వరకు అమ్మవారికి కళ్యాణమహోత్సవం, ఒడిబియ్యం, పెద్ద పట్నాలు, బోనాలు తియ్యడం జరిగింది. సోమ వారం అమ్మవారి కళ్యాణమహోత్సం సంధర్భంగా అమ్మవారి భక్తుడు గొద దేవేందర్ భక్తులకు అన్నదానం నిర్వహించారు. బుధవారం రోజున గ్రామంలో దుర్గమ్మతల్లికి బోనాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ బోదోల్ల దేవరాజు కృషితో గ్రామం నుండి అమ్మవారి దేవాలయం వరకు వీది స్థంబాలు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. యాదవ సంఘం పెద్దమనిషి గోద చంద్రం, సంఘం సభ్యులు, గ్రామ నాయకుడు వెల్పుల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రం పరిశీలన


పరీక్ష కేంద్రంను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎ.శరత్

**సంగారెడ్డి బ్యూరో మార్చి 13,ప్రభాతవార్త:**
ఈనెల 15నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల కోరకు సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎ.శరత్ పరిశీలించారు.స్తానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి విద్యుత్, తాగునీరు, ఫరిచర్,మరుగుదోడ్లు,సిసి కెమెరాలు తదితరాలను పరిశీలించారు. సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాన్ని కలెక్టర్ ఆకస్మీకంగా తనిఖీచేవారు. శిభిరం ద్వారా ప్రజలకు అందస్తున్న సేవల గురించి అక్కడికి వచ్చిన వారితో ఆడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు టార్కెట్ మేరకు కంటి పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు.

# గొర్రెగట్టులో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థుల దృశ్యం

**మునిపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:**
మునిపల్లి మండల పరిధిలోని గొర్రెగట్టు ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా అరవింద్, ఎంఈఓగా సాత్విక్, ఉపాధ్యాయులుగా మధురిత, దివ్వ, శిరీష, దీపిక, వినయ్, సాయిమనోహర్, రాకేష్, రాహుల్, పిఈటీగా సుశాంత్ ఉపాధ్యాయులుగా ఒక రోజు విధులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో దశరథ్ విచ్చేసి ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు శివకుమార్, ఎస్ఎంసీ చైర్మన్ సంఘమేశ్వర్, ఉపసర్పంచ్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకోసం నంబర్‌లెస్ ప్రీపెయిడ్ ఐడీ కార్డ్

నగదురహిత క్యాంపస్‌లను సాధించాలనే లక్ష్యంతో లియో1 విద్యార్థుల కోసం భారతదేశ మొట్టమొదటి నెంబర్ లెస్ ప్రీపెయిడ్ ఐడీ కార్డ్‌లను ప్రవేశపెట్టేందుకుగాను స్టూడెంట్ ట్రైబ్‌తో జట్టు కట్టింది.లియో1 భారతదేశ అగ్రగామి ఎడ్యుఫిన్‌టెక్ స్టార్టప్‌లతో ఒకటిగా ఉంది.ఈ కార్డును హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో జరిగిన తెలంగాణ అతి పెద్ద యువజన ఉత్సవమైన ఫ్రోస్ట్ సందర్భంగా ఆవిష్కరించింది.